:: "సుందరకాండ పఠనం" - కార్యక్రమ ప్రారంభంలో ... :: (23.06.2021)

**01.** పల్లవి : ఎంత పుణ్యమో యిటు మాకు కలిగె ।
చెంతనే నీ కృప సిద్ధించబోలు ॥ ॥ ఎంత పుణ్యమో ॥

**02.** చరణం : శ్రీపతి మీ కథ చెవులను వింటిమి ।
పాపము లణగెను భయముడిగె ।
తీపుగ తులసి తీర్థము గొంటిమి ।
శాపము దీరెను సఫలంబాయ ॥ ॥ ఎంత పుణ్యమో ॥

**03.** చరణం : గోవింద మిము కనుగోంటి మిప్పుడే ।
పావనమైతిమి బ్రతికితిమి ।
తావుల మీ పాదములకు మ్రొక్కితి ।
వేవేలు కలిగెను వేడుకలాయ ॥ ॥ ఎంత పుణ్యమో ॥

**04.** చరణం : శ్రీ వేంకటేశ్వర సేవించితి మిము ।
ధావతి దీరెను తనిసితిమి ।
వావిరి ముమ్మారు పలగొని వచ్చితి ।
నీవారమైతిమి నిలిచితి మిపుడు ॥ ॥ ఎంత పుణ్యమో ॥

- - -